## బోయే స్థానిక సంస్థలలో గులాబీ జెండా ఎగరవేయాలి



**పాలకుర్తి నవభూమి జూన్ 30** బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు...జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర 2 ఎంపీటీసీ పరిధిలోని రాఘవ పూర్,పెద్దతండా బీ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సోమవారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సన్నాహక సమావేశం బొమ్మెరా, పెద్ద తండా(బీ) గ్రామ పార్టీ అధ్యక్షుల సమక్షంలో సోమవారం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిలుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జరుపుల బాలు నాయక్, ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి లావుద్యా దేవేందర్ నాయక్ లు పాల్గొని మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపునిచ్చారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బొమ్మెరా-2 ఎంపీటీసీ పరిధిలోని అన్ని గ్రామాల లో గులాబీ జెండా ఎగరడం ఖాయం అన్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు నాంది పలుకుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకులు లకావత్ వెంకట్ నాయక్,సునావత్ భీమా నాయక్, లకావత్ మున్నా, లకావత్ బోజు, లకావత్ మల్లేష్, బానోత్ సురేష్, యాకన్నా, లకావత్ పుల్సింగ్, బానోత్ సురేష్, ధరవత్ జవహర్లాల్, భూక్యా సోమ్లా, బానోత్ మహేందర్, లకావత్ జాన్సూ, 3 గ్రామాల కార్యదర్శులు మాజీ వార్డు మెంబర్లు, రైతు కో-ఆర్డినేటర్లు యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి


### పదవి విరమణ పొందిన ఏడిఏ ఎల్లయ్య



**కోదాడ జూన్ 30(నవభూమి ప్రతినిధి)** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఏవో రజిని అన్నారు. సోమవారం పట్టణంలోని మండల వ్యవసాయ కార్యాలయంలో ఏడిఏ ఎల్లయ్య పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ చేయక తప్పదు అన్నారు. అనంతరం ఏడి ఎల్లయ్య మాట్లాడుతూ ఎక్కువ పీరియడ్ కోదాడ లో నే పనిచేశానని అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, 6 మండలాల రైతుల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరినీ కలుపుకొని పని చేశాను అని తెలిపారు.నాకు అధికారులు అందరు సహకరించారు అన్నారు. అనంతరం ఏడి ఎల్లయ్యను అధికారులు, పీఏసీఎస్ చైర్మన్లు, కార్యాలయ సిబ్బంది శాలువాలు పూలదండల తోటి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నలజాల శ్రీనివాసరావు, నంబూరి సూర్యం, సీనియర్ అసిస్టెంట్ శ్రీహరి, చిలుకూరు మండల ఏవో శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ లు వెంకటేశ్వర్లు, ప్రియాంక, పి జ్యోతి, జి సుజాత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 6న టిడబ్లుజెఎఫ్ నియోజకవర్గ స్థాయి సమావేశం

### జిల్లా గౌరవ అధ్యక్షులు ఖాజా హమీదొద్దీన్



**మిర్యాలగూడ నవభూమి జూన్ 30:-** జూలై 6న మిర్యాలగూడలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టిడబ్లుజెఎఫ్) నియోజవర్గ స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు టిడబ్లుజెఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఖాజాహమీదొద్దీన్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఫెడరేషన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజవర్గంలోని మిర్యాలగూడ పట్టణం, మిర్యాలగూడ, వేములపల్లి, మాడుగులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు విషయంలో చర్చించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టుల కుటుంబాలకు ప్రైవేట్ ఆస్పత్రులలో ఫీజు రాయితీ, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీలపై చర్చించి అమలు కోసం కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోనీ ఆయా మండలాల్లో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, లోకల్ ఛానల్ మీడియా మిత్రులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.వెంకన్న, నేషనల్ కౌన్సిల్ సభ్యులు మహేష్, జిల్లా అధ్యక్షులు ఎండి.అయూబ్, నియోజక వర్గ అధ్యక్షకార్యదర్శులు మంద సైదులు, జయరాజు, నాయకులు రాంప్రసాద్ పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కోసం ఆర్పీలు కృషి చేయాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ నవభూమి జూన్ 30:-** పట్టణ దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం (మెప్మా) రిసోర్స్ పర్సన్స్(ఆర్పిలు) మహిళా సాధికారత కోసం పని చేయాలని మునిసిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కోరారు. నూతనంగా విధుల్లో చేరిన సందర్భంగా కమిషనర్ ను ఆర్పిల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు, మురికి వాడల సమాఖ్యలను బలోపేతం చేయాలని ఆయన కోరారు. మెప్మా కార్యక్రమాలను సంపూర్ణంగా అమలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మెప్మా టిఎంసి పి.బక్కయ్య, ఆర్పిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల చంద్రకళ, నాయకులు రజిత, సరిత, భవానీ, నాగమణి, మాధవిలున్నారు.

## 12 సెల్ ఫోన్ల రికవరీ... బాధితులకు అందజేత

**పాపన్నపేట-నవభూమి:** ఇటీవల పోగొట్టుకున్న పన్నెండు సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఎవరైనా సెల్ ఫోన్ లు పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు. ఇప్పటివరకు 283 సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అయితే సిఈఐఆర్ వెబ్సైట్ ద్వారా వీటిని రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఆయన వెల్లడించారు. కాగా పాపన్నపేట ఎస్సై రికవరీ పై ప్రత్యేక దృష్టి సారించి పోగొట్టుకున్న సెల్ఫోన్లను పెద్ద ఎత్తున రికవరీ చేయడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




### మహబూబాబాద్ రోటరీ క్లబ్‌కు 7 అవార్డులు

## సామాజిక సేవలో అద్భుత విజయం






**మహబూబాబాద్ టౌన్ జూన్ 30, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ రోటరీ క్లబ్ 2024-25 సంవత్సరంలో నిర్వహించిన అద్భుతమైన సామాజిక సేవా కార్యక్రమాలకు గాను 7 ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకుంది. కొంపల్లిలోని హైందవ గౌరీ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన రోటరీ డిస్ట్రిక్ట్ 3150 అవార్డ్స్ నైట్ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి, డిప్యూటీ గవర్నర్ సాంబశివరావు, అసిస్టెంట్ గవర్నర్ భూషణ్ రావు చేతుల మీదుగా ఈ అవార్డులను క్లబ్ సభ్యులు స్వీకరించారు.సామాజిక సేవ, మహిళా సాధికారత, ప్రాథమిక విద్య, అక్షరాస్యత, వ్యాధి నివారణ, చికిత్స, నీరు, పారిశుద్ధ్యం వంటి రంగాల్లో క్లబ్ నిర్వహించిన కార్యక్రమాలకు ఈ అవార్డులు లభించాయని గవర్నర్ శరత్ చౌదరి ప్రకటించారు. గత దశాబ్దన్నర కాలంగా మహబూబాబాద్ రోటరీ క్లబ్, రోటరీ ఇంటర్నేషనల్ నిర్దేశించిన దృష్టి ప్రాంతాల్లో అసాధారణ సేవలు అందిస్తూ, పట్టణ, పరిసర ప్రాంతాల్లో గొప్ప కృషి చేస్తోందని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గూడూరు నాగేశ్వరరావు, వ్యవస్థాపక అధ్యక్షులు మాలే నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు వద్దుల సురేందర్ రెడ్డి, డాక్టర్ డోలి సత్యనారాయణ, కార్యదర్శి వేమిశెట్టి కిషోర్ కుమార్, కోశాధికారి జంగాల విజయ్ కుమార్, పూర్వ అధ్యక్షులు కొడారి నాగేంద్రరావు, సీనియర్ సభ్యులు బోనగిరి గిరిధర్ గుప్తా, ముల్లంగి మోహన్ రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, సాధు మహిపాల్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్, దూది కట్ల సత్యం, బోయినపల్లి సతీష్ రావు, ఓదెల శివకుమార్, జంగాల నరసింహారావు, శంతన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.మహబూబాబాద్ రోటరీ క్లబ్ ఈ అవార్డులతో సామాజిక సేవలో తమ అసాధారణ కృషిని మరోసారి నిరూపించింది.ఈ అవార్డులు క్లబ్ నిరంతర కృషికి గుర్తింపు మాత్రమే కాక, భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాల కోసం ప్రేరణగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

### అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు

## వంద శాతం ఫీజు రాయితీ కల్పించండి

- పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందజేయాలి
- టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా



**సిరిసిల్ల జూన్ 30 నవభూమి బ్యూరో** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ,నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని (టియుడబ్ల్యూజే హెచ్ 143 ) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కు యూనియన్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ పాత్రికేయులు ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం చేరవేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తున్నారన్నారు,అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.పేద,మధ్య తరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు నూటికి నూరు శాతం ఫీజు రాయితీతో పాటు పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.అలాగే గతంలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థల వారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈసారైనా ఖచ్చితంగా ప్రతి విద్యా సంస్థల యజమానులు మీ ద్వారా విడుదలైన ఆదేశాలను అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్, ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు గడదాసు ప్రసాద్, కొలిపాక నరసయ్య, సయ్యద్ అలీ, జితేందర్ రావు, లింగం గోపి, కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా రమేష్, రాజశేఖర్,సాగర్, షేక్ రియాజ్, విష్ణు, గంగాధర్,దుబ్బాక రాజు, మదు సాగర్, దేవేందర్, దేవరాజు, అనిల్ రావు,అజారొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగికి మోసం కారణంగా

## మూడు సంవత్సరాల జైలు శిక్ష

**సిరిసిల్ల జూన్ 30 నవభూమి బ్యూరో** నకిలీ జీతాల బిల్లులు తయారు చేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన ప్రభుత్వ ఉద్యోగికి మూడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా జరిమానా విధిస్తూ లిసిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్‌లి సోమవారం తీర్పు వెల్లడించినట్లు లిసిరిసిల్ల ఇన్స్పెక్టర్ కృష్ణలి ఒక ప్రకటనలో తెలిపారు కరీంనగర్ జిల్లా ట్రెజరీ ఉపసంచాల కుడిగా పని చేసిన ట్రెజరీ శాఖ యొక్క సబ్ ట్రెజరీ కార్యాలయం సిరిసిల్లలో గలదు. గంగరావుపేట మండలం సిరిసిల్ల ట్రెజరీ పరిధిలోనికి వస్తది గంధరావుపేట మండల కేంద్రంలో గల ప్రైమరీ హెల్త్ సెంటర్లో బానోతు నరేష్ అను అతను సీనియర్ అకౌంటెంట్గా పని చేయుచున్నాడు. అతను మోసపూరితంగా ప్రభుత్వ ఖజానా నుండి డబ్బులు కాజేయాలన్న దురుద్దేశంతో ఈ సంవత్సరం 2015 జనవరి మాసం నుండి 2015 నవంబర్ మాసం వరకు స్టాఫ్ నర్స్ శ్రీమతి జి మంజులత పేరున మరియు 2015 మార్చి నుండి 2015 నవంబర్ నెల అరుణ అను స్టాఫ్ నర్స్ పేరున వారి యొక్క నెలవారి జీతాలు బిల్లులు మరియు లీవ్ సాలరీ బిల్లులు తయారు చేసి సబ్ ట్రెజరీ కార్యాలయం సిరిసిల్లలో దాఖలు చేసి అప్పటివరకు మొత్తం 12 లక్షల 01178 రూపాయలు విడ్రా చేసి జీతం మినహాయింపు రూపాయలు 1,06,194 పోను మిగతా 11 లక్షల 5514 తన ఎస్బిహెచ్ బ్యాంకు నందు జమ చేసుకొని తన సొంత నికి వాడుకున్నాడు వాస్తవానికి విచారణలో సదరు స్టాఫ్ నర్సులు యాదవ్ మంజులత మరియు అరుణ అనువారు గంభీరావుపేట మండల కేంద్రంలో గల ప్రైమరీ హెల్త్ సెంటర్లో లో పని చేస్తాలేరని వారు వేరేచోట పని చేస్తూ వారి వారి జీతాలు బిల్లులు సంబంధిత ట్రెజరీ ద్వారా డ్రా చేసుకున్నట్లు సమాచారం కలదు ఆయా ఉద్యోగుల జీతాలు జిపిఎఫ్ మినహాయింపులు రెండింతలు రావడం అకౌంటెంట్ జనరల్ డిపార్ట్మెంట్ వారు గమనించి అధికారులతో చెప్పిన క్రమంలో తదుపరి విచారణలో బానోత్ నరేష్ పాల్పడిన మోసం వెలుగులోకి వచ్చినది సదరు నరేష్ శాఖ వారికి ఎటువంటి అనుమానం రాకుండా తన డ్రాయింగ్ అండ్ డిశ్చార్జ్మెంట్ అధికారి యాగు డాక్టర్ రమేష్ గారి సంతకాలతో కూడిన బిల్లులను ట్రెజరీ శాఖ వారి



ట్రెజరీ బిల్ రిజిస్టర్ ద్వారా ఇచ్చినాడు కాబట్టి అతడు పెట్టిన బిల్లులు ట్రెజరీ శాఖ వారు మంజూరు చేసినాడు దానికి మా సిరిసిల్ల సబ్ ట్రేసర్ సిబ్బంది అనగా సంబంధిత బిల్లులు మంజూరు చేసిన సీనియర్ అకౌంటెంట్ లో గానీ ఎస్టిఓ గానీ వారు చేస్తున్న మోసం ను గుర్తించలేక బిల్లులు మంజూరు చేసినారు. ఈ విషయం గౌరవనీయ జిల్లా కలెక్టర్ గారికి తెలియపరచగా వారు పై తదుపరి ఉత్తర్వుల తరువుల ప్రకారం బాధ్యులైన రెండు శాఖల సిబ్బందిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందని కందగట్ల శ్రీనివాస్ డిటిఓ కరీంనగర్ సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఇన్స్పెక్టర్ జి.విజయకుమార్ కేసు నమోదు చేసి నిందితుడైన బానోతు నరేష్ పై కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసినారు కోర్టు మానిటరింగ్ ఆర్.ఎస్.ఐ .శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్ట్ కానిస్టేబుల్ వేముల నరేష్ కోర్టులో 6 మంది సాక్షలను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుమల్ల సందీప్ వాదించారు కేసు పూర్వపరాలు పరిశీలించిన సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గారు నేరం రుజువు కావడంలో నిందితుడైన బానోతు నరేష్ కు మూడు సంవత్సరాల కఠిన కారాగారా జైలు శిక్షతో పాటు (10000)పదివేల రూపాయల జరిమానా విధించినట్లు సిరిసిల్ల ఇన్స్పెక్టర్ కె. కృష్ణ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

## చిన్న కాళేశ్వరం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

**కాటారం,జూన్ 30 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం నుండి వీరాపూర్ సైడ్ వెళ్ళే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పైప్ లైన్ వల్ల చాలా మంది రైతులు భూములు కోల్పోతున్నారని,ఈ పైప్ లైన్ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని,లేని యెడల బీజేపీ పార్టీ ఆద్వర్యంలో భూ నిర్వాసితుల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడం జరుగు తుందని తెలిపారు.భూములు కోల్పోతున్న రైతు లలో ఎక్కువగా ఎస్సీ,ఎస్టీ,బీసీ లు ఉన్నారని, వారికి నష్ట పరిహారం చెల్లించిన తర్వాతనే పనులు కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెవిన్యూ,ఇరిగేషన్ అధికారులు పోలీస్ బందోబస్తు తో పనులు జరిగేలా చూస్తున్నారని,ఒకవేళ అలా జరిగితే భూములు కోల్పోతున్న రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు.ఇప్పటికైనా ఇట్టి విషయంలో మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకుని భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు.



## జిల్లా జడ్జిగా నియమితుడైన ఫరిదోద్దీన్‌కు అభినందనలు



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి,**సోమవారం జిల్లా జడ్జి చేతులమీదుగా ప్రభుత్వ నియామక ఉత్తర్వులు అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లిరాంరెడ్డి దామోదర్ రెడ్డి కి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ కి, డీసీసీ అధ్యక్షుడు, వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్‌లి కి, జిల్లా లీగల్ సెల్ చైర్మన్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది నూకల సుదర్శన్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.

## జన్నారం లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**జన్నారం, నవభూమి:-**ఆదివారం సాయంత్రం 7 గంటలకు జన్నారం లయన్స్ క్లబ్ యొక్క నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. క్లబ్ ప్రెసిడెంట్ గా తోట లచ్చన్న, క్లబ్ సెక్రటరీగా ఎర్ర ప్రవీణ్ క్లబ్ ట్రెజరర్ కామెరా ప్రేమ్ సాగర్, క్లబ్ ఉపాధ్యక్షులుగా రామడుగుల రమేష్ రావు, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ తో ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ గవర్నర్ లయన్ మోర బద్రిశం గారు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ కస్తూరి సతీష్ కుమార్ , క్యాబినెట్ మెంబర్స్, ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ,జక్కు భూమేష్ అంజితరావు, లయన్స్ పెద్దలు, లేడి లయన్స్ లయన్స్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తోట లచ్చన్న మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధి కోసం సాయ శక్తుల శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి అన్ని విధాల ముందుకు తీసుకెళ్తానని క్లబ్బు సభ్యుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, నా యొక్క ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**జన్నారం, నవభూమి:-**మండలం గాంధీనగర్ లోని ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పీ సీ ఆర్ ( పూర్ణచంద్రావు )ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ మాట్లాడుతూ 30మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా బ్యాగులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్,మూల భాస్కర్ గౌడ్, షార్ఫొద్దీన్, దుర్గం తిరుపతి, స్కూల్ హెడ్ మాస్టర్ నగురు సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్

**సిరిసిల్ల జూన్ 30 నవభూమి బ్యూరో** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపిఎస్.,తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.





# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శాంతియుత దీక్ష

**రాయపర్తి జూన్ 30 (నవభూమి)** రాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆదేశానుసారము జిల్లా కమిటీ సూచనల మేరకు మండలంలోని ఉద్యమకారు లందరూ ఏకమై స్థానిక అమరవీరుల స్థూపం వద్ద శాంతియుత దీక్ష చేపట్టడం జరిగినది. తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించినందునై ఓటమి చవి చూడడం జరిగిందని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు ఒక్కొక్కరికి 250 చదర భుజం లో ఇంటి స్థలము జార?ండ్ తరహాలో రూపాయిలు 25000 పెన్షన్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని గత రెండున్నర సంవత్సరం నుంచి నానావిధ పోరాటాలు చేస్తున్నప్పటికీ నేటి ప్రభుత్వం గుర్తించకపోవడం చే ఈరోజు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శాంతియుత దీక్షలు చేపట్టడం జరిగింది. ఇందులోమండల అధ్యక్షులు ఎనగందుల శ్యాంసుందర్ జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు ఉమ్మడి జిల్లాల కన్వీనర్ మందార సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నాగండ్ల భాస్కర్ ఉపాధ్యక్షులు అపావత్ పంతులు నాయక్ ఎండి గుంశావలి సహాయ కార్యదర్శి తేజ వాళ్ళ సంతోష్ నాయక్ ఉద్యమకారులు ముత్యం రవి మునావత్ బికు నాయక్ మునావత్ సెవిలాల్ మునావత్ లక్ష్మణ్ ఎండి నయీమ్ చిన్నాల యాకయ్య చిర్ర ఎల్లయ్య దురిశెట్టి కొమురయ్య బోడ పట్ల నారాయణ మాలోతు దేవేందర్ బానోతు శ్రీను నాయక్ గుగులోతు చందు తేజావత్ రవీందర్ మునావత్ వెంకన్న నాయక్ గారలు పాల్గొన్నారు.దీక్ష విరమణకు కాయిత వెంకన్న ఎన్ సి పి ఐ గారు మడిపెద్ది యాకయ్య గారాల చేయూత ద్వారా విరమించడం జరిగింది.

## అర్జీలు స్వీకరించి పరిష్కారానికి ఆదేశించిన జిల్లా కలెక్టర్

### సందీప్ కుమార్

### ప్రజావాణికి 157 దరఖాస్తులు



**సిరిసిల్ల జూన్ 30 నవభూమి బ్యూరో** ప్రజావాణిలో వచ్చే అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి.. వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 157 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 45, హౌసింగ్ శాఖకు 33, డీఆర్డీఓకు 15, జిల్లా విద్యాధికారి 11, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 10, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 8, జిల్లా వ్యవసాయ అధికారి,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా పౌర సరఫరాల అధికారికి మూడు చొప్పున, ఫిషరీస్, జిల్లా సంక్షేమ అధికారి, ఈఈ నీటి పారుదల శాఖ, ఈఓ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎల్ డీ ఎం, ఈఈ పీఆర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ హ్యాండ్ లూమ్స్, మైనార్టీ, ఆర్ టీ సీ, జడ్పీ సీఈవో, ,సెస్, ఈఈ ఆర్ డబ్ల్యూ ఎస్, ఎస్పీ ఆఫీస్ కు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ



**ఎల్లారెడ్డిపేట జూన్ 30 నవభూమి** గొల్లపల్లి గ్రామ శివారు లో ఎల్లారెడ్డిపేట ఎస్సై కే.రాహుల్ రెడ్డి తన సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించినారు. ఇట్టి వాహన తనిఖీలో ఇద్దరు వ్యక్తులు మందు తాగి బండి నడపగా వారిపై కేసు నమోదు అయినదని, మరియు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విధిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై పేర్కొన్నారు.

## అధిక ధరలకు యూరియా అమ్ముతున్న ఫెర్టిలైజర్ షాపు యజమానులు

### పట్టించుకోని వ్యవసాయ అధికారులు

### కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా

**వాంకిడి నవభూమి** మండలం లోనీ ఫర్టిలైజర్ షాపు యజమానులు అధిక ధరలకు యూరియా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.ఆకా ఫార్మర్ సెంటర్ వద్ద ఒక యూరియా బస్తా 268 కి విక్రయించాల్సి ఉండగా 350 నుండి 400 రూపాయలు వరకు అమ్ముతున్నారు వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం లో పూర్తిగా విఫలమయ్యారు. ఇకనైనా వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి షాప్ కు వెళ్ళి రైతులకు జరుగుతున్న మోసం అధిక ధరను విక్రయించే దుకాణాలపై తనిఖీ చేయకపోవడం, పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని రైతు ఆరోపిస్తున్నారు . ఇకనైనా వ్యవసాయ అధికారులు ప్రత్యేక చొరవ చూపి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పదవి విరమణ సన్మాన మహోత్సవం

### చిన్నంబావి మండల తాసిల్దార్ ఎండీ. ఎక్బాల్ అహ్మద్

**చిన్నంబావి జూన్ 30 నవభూమి** చిన్నంబావి మండలంలోని తాసిల్దార్ ఈరోజు పదవి విరమణ కార్యక్రమము మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇక్బాల్ మాట్లాడుతూ ఎవరైనా తన పదవి కాలంలో విరమణ పొందడం సహజమని కొనియాడారు భానుప్రకాష్ ఏవో వనపర్తి మాట్లాడుతూ మనం చేసిన మంచి పనులే గౌరవాన్ని తెస్తాయని అన్నారు సుబ్రహ్మణ్యం ఆర్డీవో మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది అలసిపోయి విశ్రాంతి తీసుకోవడం కోసమే అని కాలయాపన కోసం బుక్స్ చదువాలని ఇక్బాల్ ఉన్నతమైన వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల తాసిల్దార్లు వరలక్ష్మి, మురళి గౌడ్, హిందా, రమేష్ రెడ్డి, రవికుమార్, వెంకటేశ్వర్లు, చిన్నంబావి ఎంపీడీవో రమణారావు, ఎంపీఓ రామస్వామి, చిన్నంబావి డిప్యూటీ ఎమ్మార్వో శ్రీనివాసులు మరియు వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు కార్యాలయ సిబ్బంది పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది




## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి శంఖుస్థాపన చేసిన

# ఏఎంసీ డైరెక్టర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

- పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ లావుడియా మంజులభాస్కర్ నాయక్
- పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ

**పాలకుర్తి నవభూమి జూన్ 30** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సి రెడ్డి ఆదేశాల మేరకు...జనగామ జిల్లా పాలకుర్తి మండలం కొండాపురం పెద్ద తండా కె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి శంఖుస్థాపన చేయుటకు ముఖ్య అతిథిలుగా ఐలమ్మ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ లావుడ్య మంజుల భాస్కర్ నాయక్ ,పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, కొండాపురం ఎంపీటీసీ కస్టర్ పులి గణేష్ గౌడ్, లావుడియా భాస్కర్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కొండాపురం పెద్ద తండా కే గ్రామపంచాయతీ ఇన్చార్జి గుగులోత్ కిషన్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు బాలాజీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి మనకు స్థానిక సంస్థల నోటిఫికేషన్ రాబోతుంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి రేపు జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచులను గెలిపించుకోవాలని, సర్పంచ్ ఎంపీటీసీ గెలిస్తేనే మన గ్రామము అభివృద్ధి చెందుతుందని, మన ఎమ్మెల్యే కొండాపురం పెద్ద తండా కే కు ఇప్పటికే 50 లక్షల సిసి రోడ్లు, అదేవిధంగా 50 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినారు.ఇంకా హనుమాన్ తండా నుండి సంధ్య తండ వరకు డాంబర్ రోడ్డు మంజూరు చేసినారు, ఇంకా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు గాని, ఇల్లు ఇచ్చే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ద్వారా చేయిస్తామని మన అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,అదే విధంగా మన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి టిపిసిసి ఉపాధ్యక్షులు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేసే అభివృద్ధి ఫలాలు మన గ్రామానికి అందాలంటే మీరందరూ కూడా కష్టపడి కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయాలని సర్పంచులు ఎంపీటీసీని గెలిపించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుగులోతు లచ్చిరాం, బానోతు రవీందర్, లావుడియా రవి,లావుడియా రామ్ దాన్ నాయక్, లావుడియా మాన్సింగ్ నాయక్, లావుడియా రాము నాయక్,లావుడియా మల్లు నాయక్, దారావత్ వాసు నాయక్ డైరెక్టర్ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









## చెన్నూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్‌ల ఉచిత పంపిణీ

### హైదరాబాద్ లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ సభ్యులు పుస్కూరి సోమేశ్వర్ రావు,గునిగంటి సురేష్ రావు




**పాలకుర్తి నవభూమి జూన్ 30** జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులైన ఐకాన్ గ్రాఫిక్స్ ప్రొప్రైటర్లు హైదరాబాద్ లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ సభ్యులు పుస్కూరి సోమేశ్వర్ రావు,గునిగంటి సురేష్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఐదు నోటు బుక్కుల చొప్పున 50,000 రూ. విలువ గల నోట్ బుక్స్ లను సోమవారం ఉచిత పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్కూరి రమేష్ రావు,ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి శ్రీహరి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గునిగంటి భాగ్యలక్ష్మి,లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ అధ్యక్షులు కారుపోతుల వేణు,మాజీ సర్పంచ్,ఎంపీటీసీ లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రధాన కార్యదర్శి,కారుపోతుల వెంకటయ్య,బీఆర్ఎస్ సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్,తాజా మాజీ సర్పంచ్ పార్వతి రాజేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీ పుస్కూరి కళింగ రావు,మంచుప్పుల గ్రామ మాజీ ఉప సర్పంచ్ గునిగంటి వాసు రావు,పన్నీరు వెంకన్న తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి



**కాటారం,జూన్ 30 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ప్రజావాణిలో మొత్తం 12 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు.12 దరఖాస్తు లలో అన్ని దరఖాస్తులు రెవిన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించినవే వచ్చినట్లు అధికారులు తెలిపారు.దరఖాస్తులు స్వీకరించిన అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని బాధితులకు తెలియజేసారు. కాటారం తహసీల్దార్ నాగరాజు,రెవిన్యూ సిబ్బంది ,పలు శాఖల అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు..

# పక్కాగా అమలు చేయాలి

- అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి
- ఏ15 రోజులు.టార్గెట్ 5000 నిర్మాణాలు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిధి** జూన్ (30)అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు చేరేంత వరకు అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.సోమవారం ప్రజావాణి క్రమాన్ని పురస్కరించుకొని అదనపుకలెక్టర్లు( స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్(రెవెన్యూ)రోహిత్ సింగ్లతో కలిసి జిల్లా ప్రజల నుండి కలెక్టర్ వినతులను స్వీకరించారు స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల వారికి అందజేస్తూ త్వరితగతిన ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి పరిష్కరించా లన్నారు.ప్రజావాణిలో 59 దరఖాస్తులు రాగా అందులోని కొన్నింటి వివరాలను కలెక్టర్ తెలిపారు.కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామానికి చెందిన సోమారపు.ఆమని9ఎకరాల భూమిఉన్నదని అందులో నుండి మూడు ఎకరాలు తన పేరు మీద పట్టాచేసి పట్టాదార పాస్ పుస్తక%శీ% ఇవ్వమని కలెక్టర్ను కోరింది. శ్రీవాణి అనేమహిళ జనగామలోని 11వవార్డులోనివాసంతోఉంటున్న తనకు ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నానని ఇందిరమ్మ ఇల్లు ఇప్పించమని కలెక్టర్కు వినతి సమర్పించినట్లు తెలిపారు.లింగాల గణపురం కుందారం గ్రామానికి చెందిన రామక్క అనే మహిళ వారసత్వంగా వచ్చిన భూమిని ఆమె మరిది అక్రమంగా పట్టా చేసుకున్నాడని...తన వాట తనకు ఇప్పించమని కలెక్టర్కు దరఖాస్తు ఇవ్వడం జరిగిందని తెలిపారు.చిల్పురు మండలం శ్రీపతి పల్లి గ్రామానికి చెందిన చిన్న వెంకటయ్య అనే వ్యక్తి భూమిని ఫోర్జరీ చేసి వేరే వాళ్ళు పట్టా చేయించుకున్నారని దగ్గర ఉన్న పహానీలను పరిశీలించి పట్టా పాసు బుక్కులు, తమ పేరు మీద ఇప్పించగలరని కలెక్టర్ను కోరానన్నారు.ప్రజావాణి అనంతరం వివిధ అంశాలపై అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించిమాట్లాడారు.మంజూరు అయిన ఇందిరమ్మఇళ్లనిర్మాణాలు త్వరగా పూర్తయి లబ్ధిదారులకు నగదుజమ అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ముగిసేంత వరకు పర్యవేక్షణ నిరంతర ప్రకీయగా జరగాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మాత్రమే ఇసుక ఉచితంగా రవాణా జరిగేలా తహసీల్దార్లు ప్రత్యేక పర్యవేక్షణఉండాలన్నారు ఫీవర్ సర్వేను ప్రారంభించాలని సీజనల్ వ్యాదులు ప్రబలకుండా డిపోఓ, డిఏంహెచ్వో, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంగా కలసి పనిచేయాలన్నారు.జిల్లాలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్య క్రమాన్ని సమర్ధవంతంగా నిర్వ హించాలని, జిల్లాలో టీబీ ఉన్న వారిని గుర్తించాలన్నారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి.భూభారతి పోర్టల్లో నమోదు చేసి త్వరగా విచారణ చేయాలన్నారు.మన జిల్లా మన నీరులో భాగంగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు వారి పరిధిలో గల మండల, గ్రామ స్థాయిలోని అన్ని కార్యాలయాల్లో తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతను నిర్మించాలన్నారు.జులై 15లోగా 5000 నిర్మాణాలు పూర్తి కావాలన్నారు.తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతను నిర్మించే విధానంపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టరేట్లో మనజిల్లా మన నీరులో భాగంగా తక్కువ ఖర్చుతో మొట్టమొదటిగా నిర్మించిన ఇంకుడు గుంతను అన్ని శాఖల అధికారులకు చూపించి నిర్మాణ తీరును, ప్రాధాన్యతను తెలియజేశారు ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, డిఅర్డిఏ పీడీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

## నేడు గుమ్మల్లపల్లిలో భూ సేకరణపై గ్రామసభ

### కాటారం తహసీల్దార్ నాగరాజు

**కాటారం,జూన్ 30 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గుమ్మల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ట్యాంక్ బండ్ విస్తరణ కొరకు భూ సేకరణ పై గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించనున్నట్లు కాటారం తహశీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలియ జేసారు.మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు గుమ్మల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ ప్రజలు,రైతులు,భూ నిర్వాసితులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని,మీ మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుక రావాలని కోరాడు.భూ సేకరణ పై అభ్యంతరాలు ఉంటే అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని సూచించాడు.ఇట్టిసమావేశ నోటీస్ ను ఎంపిడిఓ అడ్డూరి బాబు ద్వారా గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేసినట్లు కాటారం తహశీల్దార్ నాగరాజు తెలియచేశారు.


Office of the Tahsildar Kataram
Rc No.B/70/2025 Dated:24.06.2025
NOTICE U/s 11(2) to conduct Gramasabha of RFCTLARR Act 2013

## నేడు రైతు వేదికలో చిరుధాన్యాల సాగుపై అవగాహన

### కాటారం వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ



**కాటారం,జూన్ 30 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని రేగులగూడెం,కాటారం రైతు వేదికల వద్ద మంగళవారం రోజున ఉదయం 10 గంటల నుండి రైతు నేస్తం లో బాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ ఒక ప్రకటనలో తెలియజేసారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో చిరుధాన్యాల సాగులో మెళకువల గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ,పలు అంశాలపై సూచనలు ఇస్తారని,కాబట్టి రైతులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని చిరు ధాన్యాల సాగు విషయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలుపే మెళకువలు వినాలని సూచించారు.

## శ్రీ సోమేశ్వర కళ్యాణ మండపాన్ని ప్రజలకు

# అందుబాటులో తీసుకు రావాలి

- పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్

**పాలకుర్తి నవభూమి జూన్ 30** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో శ్రీ సోమేశ్వర కళ్యాణ మండప పనులు త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ కు పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ సోమేశ్వర కళ్యాణ మండపం ఆవరణంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.దీనికి సానుకూలంగా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ స్పందించి 10-15 రోజుల్లో తప్పకుండ పూర్తిచేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో..మాచర్ల ఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,కారుపోతుల వేణు ఎఫ్ఎస్సి వైస్ చైర్మన్,పాము శీను బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు,యాకుబ్ నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు,దార శంకరయ్య మండల రైతు కోఆర్డినేటర్,లకావత్ వెంకట్ నాయక్,బీఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకులు,గర్వందుల మల్లేష్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్,కోలా నారాయణ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,లకావత్ నాగరాజు బీఆర్ఎస్ యువజన నాయకులు,ఎడవెల్లి రమేష్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శివ సాయి పిరమిడ్ వార్షికోత్సవం



మహాముత్తారం జూన్ 30 నవభూమి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరు నగర్ 1000 క్వార్టర్స్ లోని శివసాయి పిరమిడ్ ధ్యాన కేంద్రం యొక్క ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్ఞానదాత కరీంనగర్ జిల్లా పిరమిడ్ సొసైటీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి మేడం హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ... ఒక్క పిరమిడ్ ముక్కోటి దేవాలయాలతో సమానమని అన్నారు. పిరమిడ్ లో ధ్యానం మూడింతల శక్తి అధికమని ధ్యానులంతా పిరమిడ్ ను వినియోగించుకోవాలన్నారు. ఎంతో ఇష్టంతో కష్టపడి శివ సాయి పిరమిడ్ నిర్మాణంలో భాగస్తులైన ప్రతి మాస్టర్ను, ప్రతి వ్యక్తిని అభినందించారు. భూమ్మీద జీవించే ప్రతి వ్యక్తి రుణానుబంధం కలిగిన వారేనని మానవులతో సహా అన్ని జీవరాశులు ఋణానుబంధం తీర్చుకోవడానికే ఉద్భవించాయన్నారు. మానవ జీవితంలో కర్మ సిద్ధాంతం ఎలా పనిచేస్తుందో విశదీకరించారు. అత్తా కోడలు, భార్య భర్త, తల్లిదండ్రులు, తండ్రి కొడుకులు ఒక్కొక్కరి పాత్ర ఒక్కోరకంగ పరిపూర్ణం చేసుకోవాలని జన్మ తీసుకుంటాం. కానీ ప్రాపంచిక మాయలో పడి వచ్చిన పని మర్చిపోయి అనవసరమైన పనులు చేస్తున్నామన్నారు. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ కలలుగన్న శాకాహార జగత్, ధ్యాన జగత్, పిరమిడ్ జగత్, అహింస జగత్ సంకల్పంలో ప్రతి ఒక్కరూ భాగస్తులు అవ్వాలని ఆకాంక్షించారు. మంచి పనులు చేస్తే మంచి ఫలితాలు, చెడు పనులు చేస్తే చెడు ఫలితాలు, ఎలాంటి పనులు చేస్తే అలాంటి ఫలితాలు అనుభవిస్తామని అరుణ జ్యోతి తెలిపారు. చేసుకున్న వాడికి చేసుకున్నంత మహాదేవా అని బ్రహ్మర్షి పితామహ పత్రీజీ బోధనలను గుర్తు చేశారు. పత్రీజీ మానస పుత్రిక ధ్యాన జగత్ ను ప్రతి ఒక్కరు ఆదరించాలని ప్రతి ఇంటికి ధ్యాన జగత్ పుస్తకాలు అందేలా చూడాలన్నారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిరమిడ్ సొసైటీ అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షురాల్లు గాజుల సుజాత, భాగం సీతామహాలక్ష్మి, కేపిసి జనరల్ మేనేజర్ మాధవరావు, పుష్ప మేడం, పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు, పాల్గొన్నారు.

## ఎంబిసి నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యాలపై శిక్షణ

### జిల్లా వెనుక బడిన తరగతుల అధికారి,బి.రవీందర్

**జనగామ నవభూమిప్రతినిధి:** తెలంగాణ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ(టీజిఎంబిసిడిసీ)హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ నైపుణ్యాలను (సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్,పర్సనాలిటీ డెవలప్ మెంట్, రెసూమ్ బిల్డింగ్, కమ్యునికేషన్,ఫౌండేషన్,మాక్ ఫౌండేషన్,మాక్ ఇంటర్వ్యూస్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బిల్డింగ్ మెంటల్ వెల్బింగ్ ట్రైనింగ్) పెంపొందించడానికి హైదరాబాద్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారని జిల్లా వెనుక బడిన తరగతుల అధికారి బి.రవీందర్ తెలిపారు. ఈశిక్షణ(4) రోజులు ఇవ్వబడు తుందని, శిక్షణ సమయంలో అభ్యర్ధులకు(టావెలింగ్ అలవెన్స్, భోజన వసతి సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు.అర్హతలు: (1)వయస్సు: 21 నుండి 30 సంవత్సరాల వరకు(2). విద్యార్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత.(3)ఆధార్ కార్డు(4)కుల ధృవీ కరణ పత్రం (ఎంబిసి 36 కులాల వారు మాత్రమే)(5)ఆదాయ ధృవీ కరణ పత్రం (గ్రామీణ (ప్రాంతంలో రూ.1.50 లక్షల వరకు పట్టణ (పాంతంలో రూ.2.00 లక్షల వరకు ఉండవలేనన్నారు.కావున జిల్లాలోని అత్యంత వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతీ యువకులు జూన్28 నుండిజులై 12వరకు(15 రోజులు) ఆన్లైన్ వెబ్సైట్ జిజిఓబిఏంఏంఎస్సిజిజి.గౌట్.ఇన్ ద్వారా దరఖాస్తుతో సంబంధించిన ఫారాలకు ధృవ. ప(తాలను జతపరిచి జిల్లాలోని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జులై14 సాయంత్రం 5:00 గంటల లోగా సమర్పించాలని జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రవీందర్ తెలియ జేసారు.ఇట్టి శిక్షణను జిల్లాలో, రాష్ట్రంలోని ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకులు మెరుగైన ఉపాధికి ఉపయోగించు కోవాలని మరిన్ని వివరాలకు జిల్లా బీసీ అభివృద్ధి అధికారికార్యాలయాన్ని సంప్రదించగలరని కోరడమైనదని తెలిపారు.

## మున్సిపాలిటీ బ్యూటీఫికేషన్ పనులు వేగవంతంగా చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్

**జనగామ నవభూమి ప్రతినిధి :** ఆదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ మున్సిపల్ అధికారులతో కలిసి మున్సిపాలిటీ నోటిఫికేషన్ పనులను సోమవారం పర్య వేక్షించారు.బస్టాండ్ హన్మకొండ రోడ్డులో ఏర్పాటు చేయనున్న సూర్య నమస్కారం స్టాట్యూ పనులను వేగవంతంగా చేపట్టా లన్నారు.అనంతరం పాలకుర్తి సోమేశ్వర స్వామి కళ్యాణ మండపంలో చేపడుతున్న పనులనుసంబంధిత అధికారులతో కలిసి పర్య వేక్షించారు.పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులుగా ఆదేశించారు.అనంతరం ముక్త్ భారత్ కార్య క్రమం కింద లింగాపూర్ మండల పి హెచ్ సి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు మందులను నిలవలను పరిశీలించి ప్రజలకు అవసరమయ్యే వాటిని ముందస్తుగా నిల్వ ఉంచుకోవా లన్నారు.ఈకార్యక్రమంలో డిపిఎం రాజేంద్రప్రసాద్, మున్సిపల్ ఏఈ మహిపాల్ యాదవ్, వైద్య అధికారులు పాల్గొన్నారు.



## డిప్టేషన్లను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం


### అందజేసిన సిపిఎం నాయకులు



**వీపనగండ్ల జులై 1 నవభూమి** సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ కు ప్రభుత్వ పాఠశాల నుండి డిప్టేషన్ వెళ్లిన ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు రద్దుచేసి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, డిప్టేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులను వెంటనే రప్పించాలని, బాలిక, బాలుర పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ప్రజాప్రతినిధులు పేద విద్యార్థుల గురించి ఆలోచన చేయాలి తప్ప ఉపాధ్యాయ సంఘాల గురించి కాదు, ఇప్పటికైనా స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,,, వెంటనే పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం కన్వీనర్ సతీష్ యాదవ్, సిపిఎం జిల్లా నాయకులు దేవేందర్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలి

### వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్



**వీపనగండ్ల, జులై 1 నవభూమి** వీపనగండ్ల, పానుగల్ గ్రామాలకు చెందిన రైతులు రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీపనగండ్ల మండల వ్యవసాయ అధికారి డాగేశ్వర్ గౌడ్ అన్నారు. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమం ప్రసారం అవుతుందని తెలిపారు. రైతులకి వ్యవసాయ అనుబంధ రంగాలు గురించి శాస్త్రవేత్తలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. పానుగల్ డివిజన్ సంబంధించి పానుగల్, మల్లయ్య పల్లి, దొండాయిపల్లి వీపనగండ్ల మండలంలోని వీపనగండ్ల, బొల్లారం, గోపాల్ దీన్నే, చిన్నంబావి మండలంలోని దగడపల్లి, పెద్దమారూరు, బెక్కెం గ్రామాల రైతు వేదికలో రైతు నేస్తం ప్రోగ్రాం ప్రసారం చేయబడును ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరు అని రైతులను కోరారు వ్యవసాయ అధికారి.

### మేనిఫెస్టో హామీలను

# తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మంత్రి శ్రీధర్ బాబుకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందేనని ఎద్దేవ
- మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం
- కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆరోపణలు

**కాటారం,జూన్ 30 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్ ఆధ్వర్యం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆదివారం రోజున కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన తీరును జోడు శ్రీనివాస్ తీవ్రంగా ఖండించాడు.మంథని నియోజక వర్గంలో సేవ అంటే మదన్న,మదన్న అంటే సేవ అని అలాంటి నాయకుడిని ఎంత పడితే అంత స్థాయి ని మరిచి మాట్లాడితే మేము కూడా మీ నాయకుని పట్ల అలాగే వ్యవహరిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు.హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన మాట పై కట్టు బడని మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా చరిత్ర లో నిలిచిపోతారని ఎద్దేవా చేశాడు.సొంత మండలం కాటారం,ధన్వాడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తొంబర్ల వెంకటరమణ,మండల నాయకులు జక్కు శ్రావణ్ లు మాట్లాడుతూ.. హామీల అమలు కోసం ప్రశ్నించకుండా,ఈ సమాజాన్ని,నియోజకవర్గ ప్రజలను మేనేజ్ చేస్తున్న కార్యకర్తలు పదవులు కావాలని అడగ కుండా ఎంతలో ఉండాలో అంతలోనే ఉంచుతూ, మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా తమరు ఇచ్చిన హామీలు ఎప్పుడూ నెర వేరుస్తారని ప్రశ్నించారు. ప్రజలు అడగకుండా ఈ సమాజానంతటిని మభ్య పెడుతూ,హామీలను ఎగ్గొడుతూ ప్రజలను మోసం చేయడంలో సఫలీకృతుడైండు కాబట్టి ఆయనకు తప్పకుండా ఆస్కార్ అవార్డు ఇయ్యాల్సిందే అని దుయ్యబట్టారు.నాయకులు మానం రాజబాబు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఇసుక లారీలు బంద్ చేస్తాం అని ప్రగడ్బాలు పలికి,నేడు యదేచ్ఛగా 24 గంటలు ఇసుక దోపిడిని చేస్తూ కోట్లు గడిస్తున్నారు అంటూ విమర్శించారు.గెలిచిన సంవత్సరం లోపే చిన్న కాళేశ్వరం పూర్తి చేసి చెరువులకు పొలాలకు నీళ్లు అందిస్తానని చెప్పి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కినాడని ఎద్దేవా చేశాడు.నాయకులు చకినాల ప్రశాంత్ మాట్లాడుతూ మీ నాయకుని వద్ద మెప్పు కోసం రేపు ఇచ్చే పదవుల కోసం విలువలు కోల్పోయే విధంగా మాట్లాడకండి అని,అంబటిపెల్లి లో ప్రమాదవశాత్తు చనిపోయిన దళిత యువకుల కుటుంబాలకు ఏ విధమైన న్యాయం చేశాడని అన్నారు.మంథని ఎమ్మెల్యే నటిస్తూ కాలం గడుపుతున్నాడు కాబట్టి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అని అన్నారు.నాయకులు అజ్మీర దేవ మాట్లాడుతూ..మంథని నియోజక వర్గంలో తండ్రి కొడుకులు కలిసి 40 సంవత్సరాల నుంచి ఏలిన అభివృద్ధి ఏది అని ఎద్దేవా చేశారు.కనీసం కాటారం మండలానికి బస్టాండ్ కూడా ఏర్పాటు చేయలేకపోయారు అని పేర్కొన్నాడు.తండ్రి కొడుకుల పాలనలో అలాంటి వ్యక్తుల కింద పని చేసే కాంగ్రెస్ నాయకులు మా నాయకుడిని విమర్శించడమా సిగ్గు సిగ్గు అంటూ.. మా నాయకుడు చేసిన పనుల గురించి మరొక సారి విమర్శిస్తే బాగుండదని,ప్రభుత్వం ద్వారా చేసే పనులే కాకుండా తన సొంతగా ఎన్నో సేవలు చేశారని,250 మంది ఆడబిడ్డలకు తన సొంత ఖర్చుతో అంగరంగ వైభవంగా పెళ్లిళ్లు చేశాడని, అలాగే కరోనా టైంలో కూడా చనిపోయిన మృత దేహాలకు దగ్గర ఉండి దహనం చేయించారని,కాళ్లు లేని వారికి కాళ్లు,నడవలేని వారికి సైకిళ్ళు, స్కూటర్లు ఇప్పించాదని,మా నాయకునికి మీ నాయకునికి అసలు పోలికే ఉండదని మరొకసారి మా నాయకుడిని విమర్శించే ముందు ఆలోచించి మాట్లాడండి అని హితవుపలికాడు.ఈ కార్యక్రమం లో మండల లక్ష్మారెడ్డి,కొండగొర్ల వెంకటస్వామి, గంట శ్రావణ్,గాలి సదవలి, కొండపర్తి రవి,లక్ష్మన్న, మాదాసు మొండి,కాటారం రాజమౌళి,జాగిరి ఓదేలు,వంగల రాజేంద్రచారి,బోడ తిరుపతి, ముంత బాపు,ఆడెపు రమేష్,గంట సమ్మయ్య, రజాకర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# సేవతోనే ప్రజల్లో గుర్తింపు

### విద్యా అధికారి పీ.ప్రభాకర్





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 30** సేవతోనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని మండల విద్యా అధికారి పీ.ప్రభాకర్ అన్నారు.మండలంలోని మెహర్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులిచింతల శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమాని సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి దంపతులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం. ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనివృత్తిలో అతి పవిత్రంగా ఉండేది ఉపాధ్యాయ వృత్తిని ఆయన అన్నారు. ఒక విద్యార్థిని జీవితాన్ని పూర్తిస్థాయిలో మార్చేది గురువు ఒక్కరికే సాధ్యమని అలాంటి ఈ వృత్తిలో 30 ఏళ్ల పాటు నిర్విరామంగా కొనసాగి ప్రజల్లో గుర్తింపు తెచ్చుకోవడం ఎంతో గొప్ప విషయం అని ఆయన అన్నారు శ్రీనివాసరెడ్డి ఎంతోమంది విద్యార్థులకు సహాయం అందించడంతోపాటు వృత్తిపట్ల నిబద్ధతో పనిచేసిన వ్యక్తిని ఆయన కొనియాడారు. అనంతరం తన పదవి వివరణ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగులను శ్రీనివాస్ రెడ్డి అందించారు .ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎస్ జి టి యు అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు కృష్ణ, జిల్లా కార్యదర్శి రవికుమార్, మండల కార్యదర్శి బోయ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు ఆర్ రాధిక, ప్రతినిధులు సునీత, చంద్రకళ, సబిత, తోపాటు గ్రామ కార్యదర్శి యాదగిరి మాజీ సర్పంచులు యంజాల చంద్రయ్య, సిర్పంగి స్వాతి వెంకటేష్, నాయకులు కోట సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

### వైటిపిఎస్లో ఉద్యోగాలు కల్పించాలని

# వీర్లపాలెం గ్రామస్తుల ఆందోళన

- మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు





**మిర్యాలగూడ/దామరచర్ల, జూన్ 30:-** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ వీర్లపాలెం గ్రామస్తులు సోమవారం ఆందోళన చేపట్టారు. సమస్యలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్కు తెలిపేందుకు బయల్దేరిన సుమారు 400 మందిని దామరచర్ల శివారులో వాడపల్లి పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గ్రామస్తులు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మిర్యాలగూడ రూరల్ సీఐ ప్రసాద్, వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి గ్రామస్తుల సమస్యలను తెలుసుకుని రహదారిపై ఆందోళన చేయడం సరికాదని, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో చర్చిస్తామని తెలపడంతో గ్రామస్తులు ఆందోళన విరమించి తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకునీ ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ సైదులుకు అందజేశారు. గ్రామస్తుల సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని తెలపడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు సమయంలో నిర్వహించిన ప్రజాభిప్రాయం సేకరణలో అధికారులు బాధిత వీర్లపాలెం గ్రామంలో ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని, కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంతవరకు తమ గ్రామానికి ఎలాంటి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, పలుమార్లు అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.



## మత్స్యకారులకు చేపలకు బదులు నగదు ఇవ్వాలి

### మత్స్యకారుల జిల్లా అధ్యక్షులు బాలయ్య



**వీపనగండ్ల, జులై 1 నవభూమి** వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న చేప పిల్లలు నాణ్యమైనవి కాకుండా, తగిన కాలములో చేప పిల్లలను సరఫరా చేయకపోగా, నిర్దిష్ట కాలములో పెరగాల్సిన తూకము చేప పిల్లలు పెరగక పోవడం వలన, మత్స్యకారులు, మత్స్య కార్మికులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారు అన్ని జిల్లా అధ్యక్షులు బాలయ్య అన్నారు. చేప పిల్లల పెంపకంలో రాష్ట్ర ప్రభుత్వం టెండర్ల ద్వారా పిలువగా, అట్టి టెండర్ ను దక్కించుకున్న కాంట్రాక్టర్ నాణ్యమైనవి కాకుండా ఆయా గ్రామాల చెరువులు, కుంటల నేల స్వభావానికి తగ్గట్టు చేప పిల్లలు ఇవ్వకపోవడం వలన మత్స్యకారులు, మత్స్య కార్మికులు లక్షలాది రూపాయలు కూడా నష్టపోతున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము, చేప పిల్లల బదులు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు ప్రభుత్వం ఇస్తున్న చేప పిల్లల తయారీకి అవుతున్న ఖర్చు మొత్తం డబ్బులను వారి వారి అకౌంట్లో నగదు బదిలీ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం కి గోవర్ధనగిరి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లేఖ రాయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ మరియు గోవర్ధనగిరి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మేకల సురేంద్రబాబు, ఉపాధ్యక్షులు యాటకిరి నాగన్న, కార్యదర్శి గుంటి మహేష్, కోశాధికారి కొలగారి పడిగెన్న, డైరెక్టర్లు బొలమోని పెంటన్న, ఎం. ఆంజనేయులు, మరియు సంఘం సభ్యులు బొలమోని ధర్గేష్, కోలగారి కృష్ణయ్య, కొట్టం లక్ష్మయ్య, కొలగారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 30** కార్పొరేట్ ఆసుపత్రులు అందిస్తున్న ఉచిత వైద్య సౌకర్యాన్ని చేనేతకార్మికులు సద్వినియోగం చేసుకోవాలని పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటుక రూప , టై అండ్ డై అధ్యక్షుడుభారత లవ కుమార్ అన్నారు.పురపాలక కేంద్రంలో సోమవారం తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళా సంఘం, టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ సౌజన్యంతో చేనేత కార్మికులకు ఉచిత మెగా వైద్య శిబిర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా చేనేత మహిళా కార్మికుల కోసం ఊపిరితిత్తులు, ఎముకలు ,గుండె వ్యాధులు తోపాటు గైగన్, దంతాలకు సంబంధించి ప్రత్యేక వైద్యస్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది చేనేత మహిళలతో పాటు పురుషులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్,ఏపీపీఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి జనరల్ సెక్రటరీ మాచర్ల రామచంద్రం, వీవర్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ బర్రింకల మధుసూదన్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్ , గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు శారద ప్రభాకర్, టి పి ఎస్ జనరల్ సెక్రెటరీ శశికళ, చిన్నకోట్ల రత్నారాజ్, కోశాధికారి నోముల రేఖ, వైస్ ప్రెసిడెంట్ స్వరూప, ఆడెపు శాంతి, పోచంపల్లి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా పట్టణ అధ్యక్షురాలు భోగభానుమతి , మహిళ నాయకులు మెరుగు శశికళ, కర్నాటి అంజమ్మ, భారత కల్పన, గుర్రం హేమలత, టై అండ్ డై అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజ్, ఉపాధ్యక్షులు కుడికాల రామనరసింహ, ప్రధాన కార్యదర్శి ముస్కూరి నరసింహ, అసోసియేషన్ సభ్యులు గంజి బాలరాజు వనం దశరథ, సీత భవాని, కందగట్ల శంకరయ్య, వేముల నరేష్, సీత కృష్ణ, మంగళపల్లి రమేష్, రచ్చ భాస్కర్, కడివేరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే దోహదం

**మిర్యాలగూడ నవభూమి, జూన్ 30:-** ఆత్మవిశ్వాసానికి, రక్షణ కు కరాటే ప్రతి ఒక్కరికి ఎంతగానోదోహదపడుతుందని మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ కరాటే మాస్టర్ బంటు రామారావు వద్ద కరాటే లో శిక్షణ పొందుతూ బెల్టు గ్రేడింగ్ టెస్టులో అర్హత సాధించిన విద్యార్థులకు సోమవారం పట్టణంలోని పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పి రాజశేఖర్ రాజు తన చేతుల మీదుగా బెల్టులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలన్నారు. నేటి సమాజంలో ముఖ్యంగా విద్యార్థినిలు ఆత్మ రక్షణ కొరకు కరాటే నేర్చుకోవా ల్సిన అవసరం ఉందన్నా రు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు చదువు తోపాటు కరాటే లోను శిక్షణ ఇప్పించాలన్నారు. సీనియర్ కరాటే మాస్టర్ బంటు రామారావు 30 సంవత్సరాలుగా పదివేల మందికి పైగా విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన విద్యార్థులు జాల సైదులు, రాకేష్ రెడ్డిలకు బ్లాక్ బెల్ట్, నాగార్జున, హేమంతులకు బ్రౌన్ బెల్ట్ లు,పి.అభిరామ్ కు గ్రీన్ బెల్టు, ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



